# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.26-05-2023 శుక్రవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 24-05-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/19- ది.29-04-2023 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/20- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 M.A&UD, తేది.15-3-1997 మరియు G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.83 MA&UD, తేది.15-3-1997 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 03-06-2022

| SL. NO. | FILE NO. | NAME (Sarvasri) | ASSESSMENT NO. | WARD NO. | Present Tax |
|---|---|---|---|---|---|
| 1 | A5-103399/2023 | GOPISETTY UMAMAHESWARA RAO | 1073245946 | 52 | 5219/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలులో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను 01-04-2023 నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.AC2/A5-103399/2023)

3/21- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 59 వ డివిజన్ నందలి అజిత్ సింగ్ నగర్ ఏరియా యం.కె బేగ్ స్కూల్ రోడ్ జంక్షన్ నుండి రైల్వే ట్రాక్ రోడ్ వరకు UGD నిర్మాణము పనుల వలన మరియు ఈ మధ్య కురిసిన భారీ వర్షముల వలన రోడ్ పాడై నందున, సదరు ఈ రోడ్ నందు నివసించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు మరియు సదరు రోడ్ నందు గల రోడ్ మార్జినులు అక్రమాలకు గురి అగుచున్నందున ,అచ్చట ప్రజల అభ్యర్ధన కొరకు గౌII శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు & వైస్ చైర్మన్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు మరియు శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ డివిజన్ కార్పోరేటర్ సదరు రోడ్ ను అక్రమాలకు గురి కాకుండా వెడల్పు చేసి అభివృద్ధి పరచవలసినదిగా కోరియున్నారు. కావున ఈ రోడ్డు ను వెడల్పు చేసి తారు రోడ్ అభివృద్ధి చేయుటకు రూ.40.25 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| *S. No.* | *Name of Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Widening and Improvement of BT Road with Hot mix process to Lenin Center Road from MK Baig School Road Junction to Railway track Road in Ajith singh Nagar,59th Division. | 40.25 |

కావున పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు చేయుటకు స్థాయి సంఘం వారి ఆమోదము కోరడమైనది.

(Rc.No.E11-107760 /2023)

4/22- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని **AE-4 (WS&UGD)** సెక్షన్ నందు వివిధ డివిజన్ లలో నీటి పన్ను మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పన్నులకు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చినవి. వీటిలో 9 మందికి నీటి పన్ను ట్యాపు రేటుకు సంబంధించి రూ.54,128/- రద్దు పరచి 9 నీటి పన్ను అసెస్మెంట్ నెంబర్లను తొలగించవలెను, 18 మందికి కుళ్ళాయి కనెక్షన్ లేకుండ నీటి పన్ను వచ్చుచున్నది కావున వీటికి సంబంధించి నీటి పన్ను రూ.2,31,154/- రద్దు పరచి నీటి పన్ను అసెస్మెంట్ నెంబర్లను తొలగించవలెను మరియు 29 మందికి డ్రైనేజీ కనెక్షన్ లేకుండ డ్రైనేజీ

పన్ను వచ్చుచున్నది. వీటికి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పన్ను రూ.1,42,074/- రద్దు పరచి 29 డ్రైనేజీ అసెస్మెంట్ నెంబర్లను తొలగించవలెను.

తదనుగుణంగా రద్దుపరచి తొలగించవలసిన నీటి పన్ను మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పన్ను వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| AE-4 WS TAP RATE AND METER RATE, TAX GENERATED REMOVAL OF TAP RATE TAX | | | | |
|---|---|---|---|---|
| **Sl. No.** | **Asst. No.** | **Name & Address** | **Remarks** | **Due Amount Rs.** |
| 1 | 151235 | T.Ravindra Babu, 42-4-121/A, RK Puram | Tax coming with meter rate also | 27804.00 |
| 2 | 158120 | A. Babu Rao, 77-85/1-27, Burma Colony | Tax coming with meter rate also | 1344.00 |
| 3 | 158121 | A. Nokendra, 77-85/1-28, Burma Colony | Tax coming with meter rate also | 3852.00 |
| 4 | 158119 | A. Malleswari, 77-85/1- , Burma Colony | Tax coming with meter rate also | 2124.00 |
| 5 | 158118 | A.Venkateswara Rao, 77-85/1-25, Burma Colony | Tax coming with meter rate also | 1344.00 |
| 6 | 138873 | G.Syam Babu, 43-127-18, AS Nagar | Tax coming with meter rate also | 0.00 |
| 7 | 505818 | Sk. Mohamad Rafi, Plot No.11, Old Rajiv Nagar | Tax coming with meter rate also | 11568.00 |
| 8 | 1073062214 | Dr. Babu Rajendra Prasad, 43-107/1-13, Kanaka Durga Nagar | Tax coming with meter rate also | 4248.00 |
| 9 | 1073058242 | Vij's Sai Ganapathi Resi. 43-107/1-31, YSR Road | Tax coming with meter rate also | 8352.00 |
| | | **Total** | | **54128.00** |
| 1 | 154299 | P. China Narasamma, 77-21-22, Santhi Nagar | Tax coming with out tap connection | 14154.00 |
| 2 | 306213 | S. Danjeyelu, P.No.2277, New Rajiv Nagar | Tax coming with out tap connection | 6468.00 |
| 3 | 166655 | Md. Nazruddin, P.Nbo.1374, New Rajiv Nagar | Tax coming with out tap connection | 14254.00 |
| 4 | 476899 | U.Parimala, 21-10/2-15, Madhya Katta | Tax coming with out tap connection | 5880.00 |
| 5 | 141100 | A. Srinivasa Rao, P.No.173, G Block, Vambay Colony | Tax coming with out tap connection | 9276.00 |
| 6 | 155590 | SL Suvarna Kumari, 77-28-2, Santhi Nagar | Tax coming with out tap connection | 17054.00 |
| 7 | 132509 | S.Lakshmi,42-27-16,A.S.Nagar | Tax coming with out tap connection | 28016.00 |
| 8 | 161460 | M.Sriu, P.no.267,Prakashnagar | Tax coming with out tap connection | 4628.00 |
| 9 | 1073072833 | D.Brahmananda Reddy, 78-3-15,K.K.Village. | Tax coming with out tap connection | 10056.00 |

| | | | | |
|---|---|---|---|---|
| 10 | 1073074526 | G.Satyanandam,77-16/1-41,Prakash Nagar | Tax coming with out tap connection | 0.00 |
| 11 | 1073180247 | A.Anuradha,P.no.E-507,Vambay Colony | Tax coming with out tap connection | 28080.00 |
| 12 | 1073178249 | V.Bhuvaneswari,P.no.E-307,Vambay Colony | Tax coming with out tap connection | 32732.00 |
| 13 | 1073078524 | J.Uma,P.no.1727,Rajivnagar | Tax coming with out tap connection | 11154.00 |
| 14 | 1073078528 | Vijji.Sanyasi rao,P.no.1731,Rajivnagar | Tax coming with out tap connection | 5292.00 |
| 15 | 1073077710 | Baditha.Venkata Rao,P.no.1495,Rajivnagar | Tax coming with out tap connection | 2688.00 |
| 16 | 1073077202 | R. Kiran, P.No.934, Rajiv Nagar | Tax coming with out tap connection | 6478.00 |
| 17 | 1073068677 | Kolli Boyana Pravathi, P.No.592, New RR Pet | Tax coming with out tap connection | 21672.00 |
| 18 | 1073052158 | L.Muralidhara Raju, 23-27-27, SN Puram | Tax coming with out tap connection | 13272.00 |
| | | **Total** | | **2,31,154.00** |
| 1 | 488335 | A. Anuradha, P.No.507, E Block, Vambay Colony | Tax coming with out sewage connection | 5538.00 |
| 2 | 488322 | M. Bujji Babu, P.No.465, E Block, Vambay Colony | Tax coming with out sewage connection | 5448.00 |
| 3 | 488151 | S. Naga Durga, P.No.56, E Block, Vambay Colony | Tax coming with out sewage connection | 4104.00 |
| 4 | 491081 | E. Durga, P.No.1023, Patel Nagar | Tax coming with out sewage connection | 1856.00 |
| 5 | 166873 | Sesha Ratnam, P.No.1531, Sundaraiah Nagar | Tax coming with out sewage connection | 2120.00 |
| 6 | 167698 | V. Yellamma, P.No.2381 | Tax coming with out sewage connection | 1938.00 |
| 7 | 165135 | K. Lakshmi Narayana, P.No.30 MIG, UDA Colony | Tax coming with out sewage connection | 808.00 |
| 8 | 166702 | R. Vijaya Lakshmi, 77-99-12, Radha Nagar | Tax coming with out sewage connection | 00.00 |
| 9 | 168596 | M Venkata Ramana, P.No.161, NSC Bose Nagar | Tax coming with out sewage connection | 1818.00 |
| 10 | 170468 | B. Vijaya Sri, P.No.762, NSC Bose Nagar | Tax coming with out sewage connection | 1656.00 |
| 11 | 132503 | G. Fransis, 42-70-8, AS Nagar | Tax coming with out sewage connection | 1590.00 |
| 12 | 161667 | B. Syamala Bai, P.No.690, LB Nagar | Tax coming with out sewage connection | 1716.00 |
| 13 | 132444 | B.Rajaya Lakshmi, 42-66-16, B.No.16, AS Nagar | Tax coming with out sewage connection | 4878.00 |
| 14 | 465989 | K. Siva Rama Krishna, 43-107/1-26, Andhra Patrika Colony | Tax coming with out sewage connection | 10696.00 |
| 15 | 491082 | P.Gopi, Patel Nagar | Tax coming with out sewage connection | 2494.00 |

| | | | | |
|---|---|---|---|---|
| 16 | 157893 | G. Satyanarayana | Tax coming with out sewage connection | 1818.00 |
| 17 | 168596 | M. Venkata Ramana, | Tax coming with out sewage connection | 1818.00 |
| 18 | 165682 | A. Chittemma, 77-145/1-33, Sundhraiah Nagar | Tax coming with out sewage connection | 1980.00 |
| 19 | 165691 | T. Kiran Kumar, 77-145/3-7, Sundhraiah Nagar | Tax coming with out sewage connection | 2790.00 |
| 20 | 491030 | T. Srinivasa Rao, 77-87/1-14, Santhi Nagar | Tax coming with out sewage connection | 8032.00 |
| 21 | 486500 | N. Sudheer Babu, Plot No.F9, Vambay Colony | Tax coming with out sewage connection | 1272.00 |
| 22 | 488323 | M. Ennaiah, Plot No.E468, Vambay Colony | Tax coming with out sewage connection | 4014.00 |
| 23 | 140863 | B. Rani, Plot No.F-112, Vambay Colony | Tax coming with out sewage connection | 20242.00 |
| 24 | 489918 | V.Siva Naga Ramya, 77-87/1-56, Old Payakapuram | Tax coming with out sewage connection | 16194.00 |
| 25 | 132354 | T. Chakravarthi, 42-64-34, AS Nagar | Tax coming with out sewage connection | 11130.00 |
| 26 | 134163 | K.Yohan, 42-85-17, AS Nagar | Tax coming with out sewage connection | 3196.00 |
| 27 | 133898 | B. Ratna Kumar, 42-85-6, AS nagar | Tax coming with out sewage connection | 3654.00 |
| 28 | 126053 | L.Muralidhara Raju, 23-27-27, SN Puram | Tax coming with out sewage connection | 7044.00 |
| 29 | 470697 | J.Satyanarayana, D.no-43-106/1-18B/1, Indira Nayak Nagar | Tax coming with out sewage connection | 12,230.00 |
| | | **Total** | | **1,42,074.00** |

పై న తెలుపబడిన అసెస్మెంట్ లకు వసూలు సాధ్యము కానీ నీటి పన్ను డబల్ అసెస్మెంట్ల రూ.54,128/- కుళ్ళాయి కనెక్షన్ లేని అసెస్మెంట్ లకు రూ.2,31,154/- మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ లేని అసెస్మెంట్ లకు రూ.1,42,074/- రద్దు పరచి సదరు నీటి పన్ను మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పన్ను అసెస్మెంట్లు తొలగించుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచటమైనది.

(Rc.E11-106348/23)

5/23- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్ – I పరిధిలో ఉన్న 40 మరియు 41 డివిజన్ లోని స్వాతి ధియేటర్ జంక్షన్ నుండి యన్.హెచ్ - 65 వద్ద ప్రస్తుతము ఉన్న RCC కల్వర్ట్ లో డ్రైన్ వాటర్ ఫ్లో అవ్వటం లేదు. చిన్నపాటి వర్షానికి రోడ్డు మునిగిపోతుంది. ప్రస్తుతము వున్న కల్వర్ట్ PH డిపార్టుమెంటు పర్యవేక్షణలో L & T పరిధిలో కలదు మరియు L & T వారు పనిని అపివేయుటము జరిగినది.

ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు 40 మరియు 41 డివిజన్ లోని స్వాతి ధియేటర్ జంక్షన్ నుండి యన్.హెచ్-65 RCC కల్వర్ట్ నిర్మించుటకు తయరు చేసిన అంచనా మొత్తము రూ.47.90 లక్షలు 2022-23 SSR ప్రకారము స్టాండింగ్ కమిటీ వారికి చర్చనీయాంశం సమర్పించగా SCR No. SC/2021-2022/18-59, Dt.19.07.2022న ఆమోదించడమైనది. సదరు వర్క్ ను e-procurement ద్వారా 10 సార్లు టెండర్లు పిలవగా టెండర్ నందు ఎవరూ పాల్గొనలేదు. అందు వలన ఉన్నత అధికారుల ఆదేశము మేరకు “40 మరియు 41 డివిజన్ లోని స్వాతి ధియేటర్

జంక్షన్ నుండి యన్.హెచ్ - 65 RCC కల్వర్ట్ నిర్మించుట" పనిని రద్దు చేసి అదే అంచనాలు మొత్తము తో రూ.47.90 RCC పైప్ కల్వర్ట్ లు నిర్మించుటకు.

*రద్దు చేయవలసిన పని వివరములు :*

| Sl.No. | Divi. No. | Name of work | Est. Rs. (Lakhs) |
|---|---|---|---|
| 1 | 40 & 41 | Providing RCC culvert to NH-65 at swathi junction in 40th and 41st division. | 47.90 |

*రద్దు చేయవలసిన పని స్థానం లో:*

| Sl.No. | Divi. No. | Name of work | Est. Rs. (Lakhs) |
|---|---|---|---|
| 1 | 40 & 41 | Providing pipe culvert jack Pushing method with NP3 RCC pipe size of 2.00mm dia to NH-65 at Swathi Junction in 40th & 41st divisions in circle-I area. | 47.90 |

కావున ఆమోదించిన వరుస సంఖ్య 1 రద్దు పరుచుచు దాని స్థానములో 2.00 mm dia RCC MP3 పైపు కల్వర్ట్ పైన పైపు కల్వర్ట్ Jack Pushing Method యన్ హెచ్ - 65 రోడ్డు నకు స్వాతి థియేటర్ జంక్షన్ వరకు 47.90 లక్షలు SSR-2022-23 విజయవాడ నగర పాలక సంస్థ నందు చేపట్టుటకు మరియు సదరు పని అత్యవసరముగా చేయవలెను కావున స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు లోబడి ముందుగా మేయరు గారు మంజూరు చేసిన చర్య ర్యాటిపై చేయవలసిందిగా కోరడమైనది.

(E6-111523/2022)

6/24- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లోని కృష్ణలంక వార్డు నెం.15, డోర్ నెం.61-6-23A గల ఆస్థి శ్రీ ఒగిరాల అర్జున రావు గారు వారి అర్జీ నందు సదరు ఆస్థి షిరిడి సాయి బాబా మందిర్ ట్రస్ట్ పేరున అధ్యాత్మిక కార్యకలాపాలు జరుగుచున్నవనియు సదరు ఆస్థికి పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరుతూ అర్జీని పంపినారు.

అందుపై రికార్డులు పరిశీలించగా సదరు కృష్ణలంక వార్డు నెం.15, డోర్ నెం.61-6-23A అసెస్మెంట్ నెం.1073209082 గల ఆస్థి శ్రీమతి O.P.V Sri O.N.R & thier daughter Smt. D.B.L.Memorial S.S.S.M.Trust పేరుతో అర్ధ సంవత్సరమునకు రూ.3265/- పన్ను కలదు. ఈ ఆస్థికి గల ఇంటిపన్నులు 2023-24/1 అర్ధ సంవత్సరము వరకు చెల్లించినారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన G.O.Ms.No.198, dt.24-11-2020, S.No.[1(i)] అనుసరించి దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుచున్న భవనములకు జనరల్ టాక్స్ మినహాయించుటకు ఉత్తర్వులు ఇచ్చినారు.

కావున 15వ వార్డు లోని డోర్ నెం.61-6-23A అసెస్మెంట్ నెం.1073209082 గల ఆస్థికి ది.01-04-2023 నుండి జనరల్ టాక్స్ పన్ను మినహాయింపు ఇచ్చుటకు స్థాయీ సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A13-124617/2018)

7/25- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బంది చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకోనునట్టి ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst.No. | Name of Assessee | Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 18 | 1073109725 | Y.కిరణ్ కుమార్ | 5108 |
| 3 | 8 | 1073133797 | కె.ప్రసాద రావు | 4384 |
| 2 | 13 | 1073111557 | V.కృష | 9952 |
| 4 | 12 | 1073130738 | వై. వెంకటేశ్వ రావు | 664 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 (ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A12-118283/2020)

8/26- విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ స్పోర్ట్స్ విభాగము ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు 2004 నుండి వర్కర్ గా పనిచేయుచున్న శ్రీ పైన రమేష్ (ఐ.డి. 105243775) S/o. పి. గురుమూర్తి

పక్ష వాతముతో బాధపడుచూ ది.06.04.2023న మరణించి యున్నారు. ప్రస్తుతము అతని భార్య మరియు అవివాహిత కుమార్తెకు ఎటువంటి ఆధారము లేని కారణముగా కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు జి.ఓ. యం.ఎస్. నంబరు 25 ది.18.02.2019 ద్వారా ప్రభుత్వము అందించు ఎక్స్ గ్రేషియా వారి కుటుంబమునకు అందించవలసియున్నది.

కావున పై పేర్కొన్న జి.ఓ. యం.ఎస్. నంబరు 25 అనుసరించి శ్రీ. పైన రమేష్ (అప్కాస్ వర్కర్) సహజ మరణమునకు గురి అగుటచే రూ.2,00,000/- లను వారి కుటుంబమునకు అందచేయుటకు గాను మరియు శ్రీ పైన రమేష్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగం స్థానే అతని భార్య అయిన శ్రీమతి పి.టేబీ కి అప్కాస్ నందు ఉపాధి కల్పించుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కొరకు ఉంచిన ఆఫీసు వారి సూచనను చదవటమైనది.

(Rc.Sports-2023-TSP-108388)

9/27- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధికి సమీపంలోని 20MLD STP జక్కంపూడి నందు UASBR టెక్నాలజీతో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలతో నిర్వహిస్తున్నారు. సదరు ప్లాంట్ నిర్వహణ M/s. S.G.ఎన్విరోటెక్, కాకినాడ వారికి అప్పగించటం జరిగినది. సదరు అగ్రిమెంట్ ది.30-06-2023 తో ముగియనుంది.

ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల ప్రకారం ప్రస్తుతం ప్లాంట్ నిర్వహణ కొరకు ప్లాంట్ మేనేజర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, కెమిస్ట్, స్కిల్డ్ ఎలక్ట్రీషియన్, ఆపరేటర్లు & హెల్పర్ /మజ్దూర్, ప్రతిరోజు ల్యాబ్ కెమికల్ టెస్టు, ఆయిల్ & గ్రీజ్, కేబుల్స్, కెపాసిటర్స్, ఫ్యూజులు, ఎలక్ట్రో మెకానికల్ రిపేర్ మరియు నిర్వహణ కొరకు అవసరమగు మెటీరియల్ మరియు వేస్ట్ మెటీరియల్ రవాణా కోసం అద్దెకు వాహనములు మొదలగు వాటితో నిర్వహించబడుచున్నది.

కావున ప్రజల అవసరముల దృష్ట్యా 01-07-2023 నుండి 31-03-2024 (అనగా తొమ్మిది నెలలు) వరకు ప్లాంట్ నిర్వహణ కొరకు ప్రస్తుత లోకల్ మార్కెట్ రేట్లతో రూ.28.54 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

అంచనా విలువ రూ.28.54 లక్షల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ 2023-2024 సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(ఆర్.సి.E3-108902/2023)

10/28- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-I ప్రాంతము నందు కె.టి. రోడ్డు & గణపతి రావు రోడ్లు పునరుద్ధరణలో భాగముగా గౌరవనీయులైన మేయర్ గారి ఆదేశముల మేరకు ప్రస్తుతము ఉన్న సాధారణ బ్రాకెట్లు మరియు వీధి దీపాలను తీసివేసి డెకరేటివ్ బ్రాకెట్లు మరియు LED వీధి దీపాలతో భర్తీ చేయాలని తెలిపినారు. దీనిపై ఉన్నత అధికారుల సూచనల మేరకు సర్కిల్-I ప్రాంతములో సదరు కె.టి. రోడ్డు & గణపతి రావు రోడ్లు పరిశీలించగా కె.టి. రోడ్డు 0.95 కి.మీ పొడవుతో 31 సెంట్రల్ లైటింగ్ పోల్స్ ఉన్నవి మరియు గణపతి రావు రోడ్డు 0.50 కి.మీ. పొడవుతో 14 సెంట్రల్ లైటింగ్ పోల్స్ ఉన్నవి. మొత్తం 45 సెంట్రల్ లైటింగ్ పోల్స్ కు ఉన్న సాధారణ బ్రాకెట్లు మరియు వీధి దీపాలను తీసివేసి డెకరేటివ్ బ్రాకెట్లు మరియు LED వీధి దీపాలతో మరియు

M.S పోల్స్ కు PU పెయింటింగ్‌తో భర్తీ చేయటకు SoR 2022-2023 మరియు అత్యల్ప కొటేషన్ రేట్లు ఆధారముగా ఈ క్రింది అంశాలతో అంచనా తయారు చేయడమైనది.

| | | | |
|---|---|---|---|
| ఎ) | అలంకార డబుల్ ఆర్మ్ బ్రాకెట్లు | - | 45 నెం.లు |
| బి) | 180W LED అలంకార లూమినైర్స్ | - | 90 నెం.లు |
| సి) | PU పెయింటింగ్ | - | 45 నెం.లు |
| డి) | 16 SqmmX 4 కోర్ ఆర్మర్డ్ అల్యూమినియం కేబుల్ | - | 200 Rmt |

పై నిబంధనల ప్రకారం “Replacement of Normal brackets and Street Lights with Decorative brackets and LED Lights along K.T road and Ganapathi Rao Road and providing PU paint to Existing MS poles in Circle-I area” పనిని మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,64,000/- (అక్షరాలా నలభై తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) లను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ (బడ్జెట్ అంచనా 2023-2024, 02A, SMAM కోడ్ 230-50-09) నుండి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.E3-108900/2023)

11/29- విజయవాడ నగరము సుందరీకరణలో భాగంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు బందర్ రోడ్డు వెంబడి డెకరేటివ్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని తెలిపినారు. దీనికి సంబంధించి సర్కిల్-3 ప్రాంతంలో వెటర్నరీ హాస్పిటల్ జంక్షన్ నుండి మురళీ ఫార్ట్యూన్ పార్క్ వరకు ఉన్న 26 నెం సెంట్రల్ డివైడర్ పోల్స్ కు ఈ కింది వాటి ద్వారా డెకరేటివ్ లైటింగ్ ఏర్పాటు చేయవలెను.

ఎ) 9 మీటర్ల డేకరేటివ్ కాస్ట్ అల్యూమినియం GI పోల్స్ - 26 నెం.
బి) డబుల్ ఆర్మ్స్ - 26 నెం.
సి) 180W LED లైట్లు - 52 నెం.
డి) పునాదులు - 26 నెం.
ఇ) కాయిల్ ఎర్తింగ్ - 26 నెం.
యఫ్) పాత పోల్స్ తీసివేయడం - 26 నెం.

పై తెలిపిన వాటి ప్రకారము “Providing decorative lighting with cast Aluminium with GI Pole at Bandar Road Central Divider from Veterinary Hospital Junction to Murali Fortune park in Circle-3 area.” పనిని చేపట్టుటకు స్థానిక మార్కెట్ రేట్లను ఆధారముగా (SSRలో కవర్ చేయనివి) తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,91,000/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల తొంభై ఒకటి వెయ్యి రూపాయలు మాత్రమే) GST@18%, QC@1.99%, QC on GST@18% మరియు NAC@0.1% తో అన్నీ పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(ఆర్. సి. E3-108897/2023)

12/30- విజయవాడ నగరము సుందరీకరణలో భాగంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు బందర్ రోడ్డు వెంబడి డెకరేటివ్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని తెలిపినారు. దీనికి సంబంధించి పోలీసు కంట్రోల్ రూమ్ జంక్షన్ నుండి కాకాని భవన్ వరకు ఉన్న 25 నెం. సెంట్రల్ డివైడర్ పోల్స్ కు ఈ కింది వాటి ద్వారా డెకరేటివ్ లైటింగ్ ఏర్పాటు చేయవలెను.

ఎ) 9 మీటర్ల డేకరేటివ్ కాస్ట్ అల్యూమినియం GI పోల్స్ - 25 నెం.
బి) డబుల్ ఆర్మ్స్ - 25 నెం.
సి) 180W LED లైట్లు - 50 నెం.
డి) పునాదులు - 25 నెం.
ఇ) కాయిల్ ఎర్తింగ్ - 25 నెం.
యఫ్) పాత పోల్స్ తీసివేయడం - 25 నెం.

పై తెలిపిన వాటి ప్రకారము "Providing decorative lighting with Cast Aluminium GI Pole from Police Control room junction to Kakani Bhavan Junction in circle-2 area" పనిని చేపట్టుటకు స్థానిక మార్కెట్ రేట్లను ఆధారముగా (SSRలో కవర్ చేయనివి) తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,80,000/- (అక్షరాల నలబై తొమ్మిది లక్షల యనబై వేల రూపాయలు మాత్రమే) GST@18%, QC @1.99%, QC on GST@18% మరియు NAC@0.1% తో అన్నీ పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(ఆర్. సి. E3-108709/2023)

13/31- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని కృష్ణ లంక, వార్డు నెం.15, అసెస్మెంట్ నెం. 1073118944 గల ఆస్థి MASJID-E-DARUS SALAM, గల ఆస్థికి పన్ను మినహాయింపును పరిశీలించి కౌన్సిల్ నందు వుంచి గవర్నమెంట్ వారికి పంపవలసినదిగా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారి ది.22.2.2023 నాటి అదేశాల ప్రకారము సదరు పన్ను మినహాయింపు విషయములో స్థాయి సంఘము వారి అనుమతి కోరటమైనది.

వార్డు నెం.15, అసెస్మెంట్ నెం.1073118944 గల ఆస్థి MASJID-E-DARUS SALAM, పేరుతో కలదు. సదరు ఆస్థి Super Structure కేటగిరిలో ఉన్నది మరియు సదరు ఆస్తికి రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ ఏమియు లేవు. సదరు ఆస్థిని ముస్లిమ్స్ ప్రార్ధన మందిరముగా వినియోగించుచున్నారు. సదరు ఆస్థికి గల ఇంటిపన్నులు ది.31.3.2023 వరకు పూర్తిగా చెల్లించినారు. HMC యాక్టు నందలి సెక్షన్ 281 ప్రకారము ఆస్థి పన్ను రద్దు చేయుటకు మరియు సదరు అసెస్మెంట్ నెం.1073118944 కు ప్రస్తుత సంవత్సరమునకు నమోదైన డిమాండ్ ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు రూ.11,424/- రద్దు చేయుటకు స్థాయి సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైంది.
(Rc-A13-100396/2023)

14/32- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.23.01.2023 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టిన పనులకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికెషన్ తీసుకోవలసినదిగా తెలియజేసియున్నారు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.08.05.2023 ద్వారా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2022-23 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిస్టర్ ప్రకారం అనుమతి పొందిన రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 311 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ – 2 ఇంజనీరింగ్ విభాగము నందు 2022-23 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిస్టర్ ప్రకారం అనుమతి పొందిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొంది పూర్తి చేయుటకు అత్యవసరమైన 311 పనులు వివరములు జతపరిచి సదరు పనులు ర్యాటిఫికేషన్ కోరుచు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి. DB2-110993/2022)

15/33- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.23.01.2023 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టిన పనులకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికెషన్ తీసుకోవలసినదిగా తెలియజేసియున్నారు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.08.05.2023 ద్వారా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిస్టర్ ప్రకారం అనుమతి పొందిన రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 53 అత్యవసర పనుల వివరములను తయారు చేయదమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ – 2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిస్టర్ ప్రకారం 12.05.2023 వరకు అనుమతి పొందిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొంది పూర్తి చేయుటకు అత్యవసరమైన 53 పనులు వివరములు జతపరిచి సదరు పనులు ర్యాటిఫికేషన్ కోరుచు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.E11-108917/2023)

16/34- విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ పి.మణిదీప్ వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.14-07-2021 నుండి ది.13-07-2022 వరకు రూ.7,00,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/26, తేది.28-06-2021ను చదవడమైనది.

ది.13-07-2022తో సదరు లీజు కాలపరిమితి ముగిసినందున, తదుపరి ఒక సంవత్సర కాలమునకు ప్రస్తుత లీజు మొత్తముపై 11% పెంచి రూ.7,77,000/-లు చెల్లించు పద్ధతిపై ది.14-07-2022 నుండి ది.13-07-2023 వరకు లీజు రెన్యువల్ కు ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2021-2022/29/70, తేది.19-07-2022ను చదవడమైనది.

లీజుదారుడు శ్రీ పి.మణిదీప్ లీజు మొత్తము రూ.7,77,000/-లు + 18% GSTతో కలిపి క్రమ వాయిదాలలో ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు. మరియు GST నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99 అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనలు యిచ్చియున్నారు.

కావున, అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశమునకు GST మినహాయించుచూ ప్రస్తుత లీజు కాలపరిమితి ది.13-07-2023తో ముగియుచున్నందున, ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తముపై 11.11% పెంచి రూ.8,63,325/-లు (రూ.7,77,000/- + రూ.86,325/-) చెల్లించు పద్ధతి పై మరియొక సంవత్సర కాలమునకు అనగా ది.14-07-2023 నుండి 13-07-2024 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-107155/2021 – E.No.5633)

17/35- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.08.05.2023 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.02.2021 నుండి 30-04-2023 వరకు రూ.5,00,000/-లు లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 126 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.02.2021 నుండి ది.30-04-2023 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 126 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.EE3-103644/2022)

18/36- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-04-2023 నుండి ది.30-04-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**ది.26-05-2023వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

19/37- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో 26వ డివిజన్ నందు కొన్ని ఇండ్లకు నీటి పన్ను, ట్యాపు రేటు మరియు మీటర్ రేట్లు పై 2 విధములుగా వచ్చుచున్నందున తగు చర్యలు తీసుకొనవలసినదిగా తేది.27-04-2023న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు 26వ డివిజన్ కార్పోరేటర్ గారి ప్రతిపాదనను అనుసరించి, కౌన్సిల్ వారు C.R.No.25, తేది.27.04.2023 నందు ప్రతిపాదన ఆమోదించడమైనది.

అందుపై తగు విచారణ జరుపగా సుమారు 24 HSC లకు నీటి పన్ను మీటరు పద్ధతితో పాటుగా, ట్యాప్ రేటు పద్ధతిన అదనముగా పన్ను వచ్చుచున్నది. కావున ఈ 24 HSC లకు ట్యాప్ రేట్ పద్ధతిన వచ్చు పన్నును రద్దుపరచవలసి ఉన్నది.

రద్దు పరచవలసిన నీటి పన్ను వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి:

| S. No. | Door No. | Assessment No. | Water HSC No. | Meter HSC No. | Date of Conversion | Owner Name | Amount in Rupees |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 31-23-1A | 1073097041 | 1073087840 | 27B/106 | 1-7-2006 | CH.NEELIMA,D/O.NAGE NDRA KUMAR | 78,828.00 |
| 2 | 31-23-1B | 1073097042 | 1073087841 | 27B/106 | | CH. NEELIMA, D/O.NAGENDRA KUMAR | 78,888.00 |
| 3 | 31-3-16 | 1073095817 | 1078087039 | 27B/104 | 1-6-2006 | POTHINENI VENKATA RAVI | 72,588.00 |
| 4 | 31-3-14 | 1073095914 | 1073087107 | 5/36 | 1-10-2017 | RAMISETTI VEERASWAMY, S/O RANGARAO | 53,580.00 |
| 5 | 31-23-1/4 | 1073097083 | 1073087873 | 27B/88 | 2-5-2005 | ANJUM AF SHAN | 18,144.00 |
| 6 | 31-4-70 | 1073095906 | 1073087100 | 5/40 | 19-9-2018 | AKI NAGA RATNA KUMARI,AKI N S V RADHAKRISHNA | 15,408.00 |
| 7 | 31-12-3/1 | 1073096279 | 1073087298 | 24/204 | 1-5-2007 | ANDE LAKSHMI TULASI BRUNDAVANA, W/O.SUNDARESWARA RAO | 65,172.00 |
| 8 | 31-8-11,F.NO.1F-203 | 1073096039 | 1073087200 | 24/224 | 4-11-2011 | KOTHA SURYANARAYANA S/O SUBBA RAO | 11,556.00 |
| 9 | 31-10-12 | 1073096720 | 1073087590 | 5/31 | 3-12-2016 | PRABHALA ANJANEYA PRASAD, S/O ATCHUTA RAMAIAH | 3,372.00 |
| 10 | 31-12-30 | 1073096910 | 1073087720 | 5/43 | 1-4-2020 | AREPALLI JAYAPRABHAVATHI | 38,304.00 |
| 11 | 31-12-29A | 1073096912 | 1073087721 | 27B/72 | 1-10-2003 | M DURGA PRASAD & T V S RATNAM | 19,584.00 |
| 12 | 31-10-7A | 1073096782 | 1073087651 | 5/41 | 1-9-2019 | D. VISWESWARI | 38,304.00 |
| 13 | 31-12-19/A | 1073096884 | 1073087707 | 24/235 | 03-11-14 | I.TIRUPATHAIAH | 19,584.00 |
| 14 | 31-12-13A | 1073096907 | 1073087719 | 5/50 | 12-12-21 | DONEPUDI SUNIL KUMAR, S/O BALA PRASAD | 4,248.00 |
| 15 | 31-13-11A,SF-3 | 1073096349 | 1073087324 | | | NARA ESWARARAO, S/O (LATE) TAVITINAIDU | 2,124.00 |
| 16 | 31-24-100A | 1073097194 | 1073087937 | | | K.MALLI BABU | 4,032.00 |
| 17 | 31-24-101/A | 1073097601 | 1073014488 | | | T.CHANDRAVATHI, W/O NAGESWARARAO | 16,248.00 |
| 18 | 31.24.101/A | 1073096872 | 1073087699 | | | K. KUSUMAKUMARI | 19,530.00 |
| 19 | 31-9-18&19 | 1073095742 | 1073086977 | 5/26 | 10-11-2016 | Sai Dinesh | 22,380.00 |
| 20 | 31-9-18&19 | 1073095754 | 1073086988 | 5/26 | 10-11-2016 | Arni Parimala | 17,208.00 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 21 | 31-2-5A | 1073097516 | 1073001626 | 5/34 | 19-12-2016 | K. Lakshmi Sarala | 24,360.00 |
| 22 | 31-2-5A | 1073095781 | 1073087004 | 5/34 | 19-12-2016 | B. Chandrakanth | 25,836.00 |
| 23 | 31-2-5A | 1073097515 | 1073001620 | 5/34 | 19-12-2016 | S. Srinivasa mohan | 42,846.00 |
| 24 | 31-2-1/1 | 1073096800 | 1073087666 | 5/38 | 15-12-2017 | B. Sesharatnam | 28,536.00 |
| | **TOTAL** | | | | | | **7,20,660.00** |

పైన తెలుపబడిన విధముగా ట్యాప్ రేట్ పద్ధతిన వచ్చు పన్ను, ఆయా అస్సెస్మెంట్లకు ఎదురుగా చూపబడిన మొత్తములతో పాటుగా ట్యాప్ రేట్ పద్ధతి రద్దు పరచు పర్యంతము వచ్చు నీటి పన్ను మొత్తము రద్దు పరచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు వుంచడమైనది.

(Rc.E10-108953/23)

20/38- విజయవాడ నగరపాలక సంస్థ నందు లీగల్ అడ్వైజర్ గా గౌరవ వేతనముపై నియమించుటకు శ్రీమతి పెద్దింటి సీత, అడ్వకేటు గారు ది.01-02-2023న దరఖాస్తు చేసియున్నారు. ఈ సందర్భముగా విజయవాడ నగరపాలక సంస్థ నందు లీగల్ వ్యవహారముల యందు న్యాయపరమైన సలహాలు అందించుటకుగాను గౌరవ వేతనము నెలకు రూ.1,25,000/-లు చెల్లించు షరతుపై విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయుటకు వారు దరఖాస్తు చేసియున్నారు.

శ్రీమతి పెద్దింటి సీత, అడ్వకేటు గారు విజయవాడ నగరపాలక సంస్థకి సంబంధించిన మొత్తం కోర్టు కేసులకు సంబంధించిన పనులకు వారు హాజరవుతారనియూ, హై కోర్టు వెబ్సైట్ నుండి కోర్టులో ఫైలింగ్ సెక్షన్ నుండి VMCకి వ్యతిరేకంగా దాఖలు చేయబడిన అన్ని కేసుల వివరముల యొక్క సమాచారమును తీసుకొని, సదరు సమాచారము నుండి రోజువారీగా దాఖలు చేయబడిన కేసులపై సంబంధిత అధికారికి తెలియజేయుట మరియు సంబంధిత సెక్షన్లు / విభాగముల యొక్క అధికారులకు అవసరమైన సూచనలను తెలియజేయగలరనియూ, విజయవాడ నగరపాలక సంస్థ నందు సంబంధిత అధికారుల నుండి సూచనలను స్వీకరించిన తర్వాత, సంబంధిత కేసుల నమోదుపై పేర్కొన్న సమాచారమును పొందేందుకు అనుగుణంగా, సంబంధిత విభాగము వారు సమర్పించిన పేరావైజు రిమార్కులను సమీక్షించిన తదుపరి కౌంటర్లు, అఫిడవిట్లు మొదలైన వాటిని సిద్ధం చేయగలరనియూ మరియు వాటిని కోర్టు ఫైలింగ్ సెక్షన్లో సకాలంలో దాఖలు చేయగలరనియూ, ప్రతిరోజు దాఖలు కాబడిన జాబితాను తనిఖీ చేసి మరియు తదుపరి తేదీన విచారణ కోసం జాబితా చేయబడిన కేసులను నోట్ చేసుకొని, సదరు కేసులకు సంబంధించిన విచారణ కొరకు సంబంధిత అధికారులకు తెలియజేసి వారిని సమన్వయం చేయగలరనియూ, కోర్టు ధిక్కార కేసులు నమోదు కాబడకుండా చూసేందుకు గౌరవనీయ కోర్టులు జారీ చేసిన ఆదేశములకు అనుగుణంగా సంబంధిత శాఖాధికారులకు నిరంతరం సంబంధిత కేసుల వివరములు తెలియజేయ గలరనియూ, సదరు కేసులకు సంబంధించిన మరియు అవసరమైన గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వుల కాపీలను తక్షణ చర్య కోసం సంబంధిత అధికారులకు అందజేయగలరనియూ తెలియజేసియున్నారు.

ఈ సందర్భముగా తెలియచేయునది ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థకు న్యాయపరమైన సలహాలు ఇచ్చుటకు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము ముగ్గురు MSCలు పనిచేయుచున్నారు. ఇంకనూ తెలియచేయునది ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థకు

సంబంధించిన వివిధ కోర్టు కేసులు, వివిధ కోర్టులలో వివిధ దశలలో పెండింగ్లో ఉన్నవి. ప్రస్తుత పరిస్థితులలో సదరు కేసులకు సంబంధించి పేరావైజు రిమార్కులు తయారు చేయుటకు మరియు న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొనుటకు సలహాలు ఇచ్చుటకు అనుభవశాలి అయిన న్యాయవాది సేవలు ప్రత్యేకముగా చాలా అవసరముగా వున్నందున, శ్రీమతి పెద్దింటి సీత, అడ్వకేటు గారు AP High Court లో న్యాయవాదిగా ప్రాక్టీసు చేయుచున్నందున, విజయవాడ నగరపాలక సంస్థ యొక్క న్యాయపరమైన విషయములు త్వరితగతిన పరిష్కరణకు వారి సేవలు ఎంతో ఉపయుక్తమని భావించి, వారు విజయవాడ నగరపాలక సంస్థలో లీగల్ వ్యవహారములు పర్యవేక్షణ చేయు నిమిత్తము వారి సేవలను వినియోగించుకొనుటకు గాను గౌరవ వేతనము నెలకు రూ.1,00,000/-లు చొప్పున ఒక సంవత్సర కాలమునకు రూ.12,00,000/-లు మంజూరు చేయుటకుగాను గౌరవ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(G9-109592/2022)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

| | |
|---|---|
| నుండి: | టు: |
| శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్., | గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ |
| సెక్రటరీ, | మరియు మేయరు గారికి |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు స్థాయీ సంఘ సభ్యులకు, |
| విజయవాడ. | విజయవాడ నగరపాలక సంస్థ, |
| | విజయవాడ. |

**తేది: 26-05-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.26-05-2023 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

## ది.26-05-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/19 | ధృవీకరించడమైనది. |
| 2/20 | ఆమోదించడమైనది. |
| 3/21 | ఆమోదించడమైనది. |
| 4/22 | ఆమోదించడమైనది. |
| 5/23 | ర్యాటిఫై చేయడమైనది. |
| 6/24 | ఆమోదించడమైనది. |
| 7/25 | ఆమోదించడమైనది. |
| 8/26 | ఆమోదించడమైనది. |
| 9/27 | ఆమోదించడమైనది. |
| 10/28 | ఆమోదించడమైనది. |
| 11/29 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 12/30 | ఆమోదించడమైనది. |
| 13/31 | ఆమోదించడమైనది. |
| 14/32 | ర్యాటిఫై చేయడమైనది. |
| 15/33 | ర్యాటిఫై చేయడమైనది. |
| 16/34 | ఆమోదించడమైనది. |
| 17/35 | ర్యాటిఫై చేయడమైనది. |
| 18/36 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు** : |
| 19/37 | ఆమోదించడమైనది. |
| 20/38 | ఆమోదించుచూ, 3 నెలల తదుపరి వారి పని తీరు ఆధారముగా కొనసాగించుటకు తీర్మానించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘు చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండా లోని 18/36వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.04.2023 నుండి 30.04.2023 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1.4.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.4.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 43,98,50,686 | 46,62,95,871 | 90,61,46,557 | 21,61,68,022 | 68,99,78,535 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,50,52,197 | 1,75,92,260 | 6,26,44,457 | 67,21,000 | 5,59,23,457 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 30,03,02,842 | 21,21,92,266 | 51,24,95,108 | 26,88,64,318 | 24,36,30,790 |
| 3 | అమృత్ పధకము | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్ధిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 26,07,81,257 | 0 | 26,07,81,257 | 0 | 26,07,81,257 |
| 5 | 15 వ ఆర్ధిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 242,67,75,726 | 0 | 242,67,75,726 | 0 | 242,67,75,726 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,42,755 | 2,948 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,45,309 | 2,965 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 1,77,451 | 36,916 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,59,020 | 4,22,000 | 6,81,020 | 0 | 6,81,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 11,18,22,805 | 0 | 11,18,22,805 | 0 | 11,18,22,805 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.04.2023 నుండి 30.04.2023 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1.4.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.4.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 25,35,899 | 0 | 25,35,899 | 25,35,899 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 31,46,000 | 0 | 31,46,000 | 0 | 31,46,000 |

| 1.04.2023 నుండి 30.04.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 62,59,57,337 |
| 2 | ఇతర పన్నులు | 3,74,44,308 |
| 3 | వృత్తి పన్ను | 1,50,86,492 |
| | **మొత్తం** | **67,84,88,137** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 14,53,93,249 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 45,48,079 |
| 3 | జీత భత్యములు | 47,78,905 |
| 4 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 3,64,610 |
| 5 | జి ఎస్ టి చెల్లింపులు | 1,07,17,058 |
| 6 | వాహనముల అద్దె చెల్లింపులు | 7,84,996 |
| 7 | వెహికల్ స్పేర్ పార్ట్స్ & మర్మత్తులు | 13,22,245 |
| 8 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 17,83,653 |
| 9 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 46,740 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 61,52,243 |
| 11 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 49,52,690 |
| 12 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 13,16,432 |
| 13 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 23,659 |
| 14 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,44,854 |
| 15 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 13,46,524 |
| 16 | లీగల్ సెల్ సెక్షన్ "సీ" బిల్లులు | 6,33,600 |
| 17 | స్పోర్ట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,02,680 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 5,78,534 |
| 19 | "సి" సెక్షన్ "సీ" బిల్లులు | 6,364 |
| 20 | ఆర్. ఎఫ్.ఓ "సీ" బిల్లులు | 81,010 |
| 21 | జోనల్ కమీషనర్ - I "సీ" బిల్లులు | 96,719 |
| 22 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 9,13,252 |
| 23 | టెలిఫోన్ బిల్లులు | 11,96,591 |
| 24 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 25 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,73,57,366 |
| 26 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 7,79,241 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 9,17,440 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 2,95,060 |
| 29 | విద్యా వాలెంటీర్ల వేతనములు | 22,53,928 |
| 30 | గౌరవ వేతనము | 4,35,200 |
| 31 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 57,36,100 |
| | **మొత్తం** | **21,61,68,022** |

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో April, 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ )** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 18,73,43,250 |
| 2 | ఎల్ .టి.సి.సి. & హెచ్ .టి.సి.సి  కరెంట్ బిల్లుల చెల్లింపులు | 7,73,39,361 |
| 3 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 41,81,707 |
| | **మొత్తము** | **26,88,64,318** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.